శాంతించిన పసిడి

రూ.1,200 తగ్గిన పదిగ్రాముల ధర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం ధరలు ఎట్టకేలకు శాంతించాయి. రోజుకొక రికార్డు స్థాయికి చేరిన పుత్తడి సోమవారం రూ.89 వేల దిగువకు పడిపోయింది. అధిక ధరల కారణంగా కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో ధరలు దిగొచ్చాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.1,200 తగ్గి రూ.88,200కి దిగొచ్చింది. ధరలు తగ్గకముందు ఇది రూ.89,400గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర కూడా రూ.1,200 దిగి రూ.89 వేల నుంచి రూ.87,800గా నమోదైంది. బంగారంతో పాటు వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి రూ.1,200 తగ్గి రూ.87,800గా నమోదైంది. అయినప్పటికీ ఫ్యూచర్ మార్కెట్లో ఏప్రిల్ నెల డెలివరీకిగాను తులం ధర రూ.431 అధికమై రూ.85,118కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,911.95 డాలర్లు పలుకగా, వెండి 32.89 డాలర్ల వద్ద ఉన్నది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం: LGD/L/08/2024-25/OT
తేదీ: 15.02.2025

టెండరు నం. LGD/L/08/2024-25/OT-E-Tender - ముగింపు తేదీ: 08-03-2025న 11.00 గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Dy. CEE/LGDS వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే తమ ఒరిజినల్/రివైజ్డ్ బిడ్లను దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించ బడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

కాంట్రాక్టర్లు బయానా (బిడ్ సెక్యూరిటీ) నిమిత్తం ఈ టెండరుకు సంబంధించి ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా నగదులో గానీ లేదా భారతదేశంలోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా దాఖలు చేయుట లేదా టెండరు డాక్యుమెంట్లలో తెలిపిన విధంగా చెల్లింపులు చేయుటకు అనుమతించ బడతారు. బ్యాంక్ గ్యారంటీ బాండ్ అనుబంధం-VI ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు గడువు దాటి 60 రోజుల కాల వ్యవధి కొరకు చెల్లుబాటులో ఉండాలి. ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీ బిడ్స్ దాఖలు గడువు 5 పని రోజులలోగా టెండరు డాక్యుమెంట్‌లో సూచించిన ప్రకారం నామినేట్ చేయబడిన అధికారికి స్వయంగా అందజేయాలి. ఇ-టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో బి.జి. స్కాన్ చేసిన కాపీ దాఖలు చేయనట్లయితే మరియు/ లేదా నిర్దిష్ట కాల వ్యవధిలోగా ఒరిజినల్ బి.జి. దాఖలు చేయనట్లయితే బిడ్ వెంటనే తిరస్కరణకు దారి తీస్తుంది.

1 **టెండరు నంబర్:** LGD/L/08/2024-25/OT. **పని వివరణ:** క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ వద్ద EMU DTCs మరియు MEMU MCsలో క్యాబ్ ఎసి యూనిట్స్ ఓవర్‌హాలింగ్. **ప్రకటిత విలువ:** రూ. 32,00,848/- (ముప్పై రెండు లక్షల ఎనిమిది వందల నలబై ఎనిమిది రూపాయలు మాత్రమే), **బిడ్ సెక్యూరిటీ:** రూ. 64,000/-, **పూర్తి చేయు కాలం:** అంగీకార లేఖ జారీ తేదీ నుండి 24 నెలలు, **ముగింపు తేది:** 08-03-2025న 11.00గం.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం: డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

తదుపరి టెండర్ నిబంధనలు/వివరాలు (టెండర్ డాక్యుమెంట్స్‌లో లభిస్తాయి) మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్, సవరణ కొరకు మా వెబ్‌సైట్: https://www.ireps.gov.inను దర్శించండి.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

టెండర్ నోటీస్ నెం.ELE-TRS-GTL-24-25-e-TN-11, తేది: 10-02-2025

దిగువ తెలిపిన పనుల కొరకు 05-03-2025న 16.00 గం.వరకు దిగువ సంతకందారు టెండర్లు కోరుచున్నారు.

1, **టెండర్ నెం.** ELE-TRS-GTL-24-25-e-TN-11, తేది: 10-02-2025. **వివరణ:** లోకోమోటివ్ షెడ్, గుంతకల్ వద్ద 02 సంవత్సరాల కాలానికి ఎలక్ట్రిక్ లోకోమోటివ్ రూఫ్ మౌంటెడ్ క్యాబ్ ఎయిర్ కండీషనర్స్ (ఎఆర్‌సి) వార్షిక మరమ్మతులు. **సుమారు విలువ:** రూ.22,00,015.60, **బయానా:** రూ.44,000/-, **కాంట్రాక్ట్ కాలం:** రెండు సంవత్సరాలు,

ముగింపు తేది మరియు సమయం: 05-03-2025న 16.00 గం.కు.

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in**కు లాగిన్ అవ్వండి. టెండర్‌కు ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

టెండరుదారులకు గమనిక:
1. ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/బిడ్ వేయుటకు కాంట్రాక్టరు చెల్లుబాటగు DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్)కలిగి ఉండాలి.
2. టెండరుదారు(లు), టెండరు దాఖలుకు ముందుగా పై టెండర్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో మాత్రమే రైల్వే ద్వారా జారీ చేసిన ఏదేని సవరణ ఉన్నట్లయితే గమనించి, దాని ప్రకారం నడుచుకోవాల్సిందిగా కోరడమైనది.
3. టెండరుదారులు బయానా ధరను నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలి. లేనిచో ఆఫర్ చెల్లనిదిగా పరిగణించబడును మరియు తిరస్కరించబడును.

సీనియర్ డివిజినల్ మెకానికల్ ఇంజినీర్, లోకోమోటివ్ షెడ్, గుంతకల్

టెండరు నం. M224-EPOXY-01-తేది: 17-02-2025

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటి చీఫ్ మెకానికల్ ఇంజినీర్/RYPS, దక్షిణ మధ్య రైల్వే, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241 వారు ఇ- టెండరు కోరుచున్నారు.

1. **టెండరు నం.** M224-EPOXY-01-, తేది: 17.02.2025. **వివరణ:** 24 నెలల కాలానికి వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి, దక్షిణ మధ్య రైల్వే వద్ద అన్ని రకాల అర్హత గల వేగన్స్‌పై వెల్డెడ్ జాయింట్స్‌పై ఎపాక్సీ హెవీ డ్యూటీ, నాన్-ఇన్‌ఫ్లేమబుల్ మరియు వాటర్ ప్రూఫ్ కోటింగ్ సరఫరా మరియు అప్లికేషన్- పరిమాణం- 9,600 రన్నింగ్ మీటర్స్, **పరిమాణం:** 9,600 రన్నింగ్ మీటర్స్, **పూర్తి చేయు కాలం:** 24 నెలలు. **టెండరు విలువ:** రూ. 49,25,962.92 (నలబై తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల అరవై రెండు రూపాయల తొంబై రెండు పైసలు మాత్రమే). **డిపాజిట్ చేయాల్సిన బయానా:** 98,500/- (తొంబై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే). **టెండరు డాక్యుమెంటు ధర:** ఉచితం. **ఆఫరు చెల్లుబాటు:** తెరుచు తేదీ నుండి 60 రోజులు. **టెండరు రకం:** IRGCC-2022చే రూపొందించబడిన పనుల టెండరు. **టెండరింగ్ విధానం:** బహిరంగ టెండరు-సింగిల్ ప్యాకెట్. **బిడ్ ముగింపు తేదీ & సమయం:** 10-03-2025న 15.00 గం.వరకు. **టెండరు డాక్యుమెంట్ మరియు సవరణ:** వెబ్‌సైట్ http://www.ireps.gov.inను దర్శించండి. **ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు పోస్టల్ చిరునామా:** చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241

డిప్యూటి చీఫ్ మెకానికల్ ఇంజినీర్, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి

టెండరు ప్రకటన

దిగువ పనుల కోసం సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ వారు **10-03-2025న 15.00 గంటల** వరకు ఇ-టెండరింగ్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

1. **టెండరు నం.** N-SG-36-2024-25-TR-43 తేది: 14-02-2025. **పని పేరు:** మన్మాడ్-ముద్ఖేడ్ - (UP, DN & SL)-TRR (P)-45.78 Tkm (130 Kmph)కు సంబంధించి S&T పనులు. **సుమారు విలువ** (రూ.) 1,03,44,586/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ): 2,01,700/-, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **టెండర్ ఫారం ధర:** లేదు

2. **టెండరు నం.** N-SG-36-2024-25-TR-44 తేది:14-02-2025. **పని పేరు:** మన్మాడ్-ముద్ఖేడ్- (SL)-TRR (P)-49.304 Tkm (130 Kmph)కు సంబంధించి S&T పనులు. **సుమారు విలువ** (రూ.) 1,04,60,825/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ): 2,02,300/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **టెండర్ ఫారం ధర:** లేదు

3. **టెండరు నం.** N-SG-36-2024-25-INT-45 తేది:14-02-2025. **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లోని LSR-POZ స్టేషన్ల మధ్య, BMF-MRV , LC-37 మధ్య, BDU- జాల్నా LC 168 మధ్య LC నం. 72 యొక్క ప్రతిపాదిత ఇంటర్‌లాకింగ్. **సుమారు విలువ** (రూ.) 1,64,33,726/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ): 2,32,200/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **టెండర్ ఫారం ధర:** లేదు.

4. **టెండరు నం.** N-SG-36-2024-25-UF SBI-46 తేది:14-02-2025. **పని పేరు:** 24 నెలల కాల వ్యవధి కోసం నాందేడ్ డివిజన్‌లో 23 బ్లాక్ సెక్షన్ వద్ద M/s. Webfil make యొక్క యూనివర్సల్ ఫెయిల్ సేఫ్ బ్లాక్ ఇన్‌స్ట్రుమెంట్ (UFSBI) కార్డ్ కొరకు వార్షిక మరమ్మతు కాంట్రాక్ట్ (ARC). **సుమారు విలువ** (రూ.) 35,45,107/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ): 70,900/- **పూర్తి చేయు కాలం:**24 నెలలు, **టెండర్ ఫారం ధర:** లేదు.

పై టెండర్ **10-03-2025న 15.00 గంటలకు** ముగించబడును.

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, నాందేడ్
A0225

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

కోలుకోని ఎగుమతులు



వరుసగా మూడో నెల క్షీణత • జనవరిలో 36.43 బిలియన్ డాలర్లే
నిరుడుతో పోల్చితే 2.38 శాతం పతనం • 22.99 బిలియన్ డాలర్లకు వాణిజ్య లోటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: దేశీయ ఎగుమతులు వరుసగా మూడో నెలా పడిపోయాయి. గత నెల 36.43 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. నిరుడుతో పోల్చితే ఈ జనవరిలో 2.38 శాతం తగ్గినట్టు సోమవారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాలు చెప్తున్నాయి. మరోవైపు దిగుమతులు భారీగా పెరిగాయి. ఆయా దేశాల నుంచి భారత్‌కు గత నెలలో 59.42 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులు జరిగినట్టు తేలింది. ఏడాది క్రితంతో చూస్తే 10.28 శాతం ఎగబాకడం గమనార్హం. దీంతో వాణిజ్య లోటు కూడా 22.99 బిలియన్ డాలర్లకు చేరింది. గత ఏడాది జనవరిలో 16.55 బిలియన్ డాలర్లుగా ఉన్నది. కాగా, పెట్రోలియం ధరల్లో ఒడుదొడుకులు, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులే భారతీయ ఎగుమతుల క్షీణతకు కారణమని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, ముడి చమురు దిగుమతులు గత నెల 13.43 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. నిరుడు జనవరిలో 16.56 బిలియన్ డాలర్ల క్రూడాయిల్ దిగుమతులు జరిగాయి. గత ఏడాది డిసెంబర్‌లో 15.27 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

పెరిగిన బంగారం దిగుమతులు

గత నెలలో దేశంలోకి పసిడి దిగుమతులు 40.79 శాతం పెరిగాయి. గత ఏడాది జనవరిలో 1.9 బిలియన్ డాలర్ల విలువైన పుత్తడి దిగుమతులు జరుగగా.. ఈ ఏడాది మాత్రం 2.68 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. దేశీయంగా పెరిగిన డిమాండే కారణమని వాణిజ్య మంత్రిత్వ శాఖ చెప్తున్నది. అయితే అంతకుముందు నెల డిసెంబర్‌లో 4.7 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతులు దేశంలోకి వచ్చినట్టు తేలింది. ఇక ఈ దిగుమతుల్లో 40 శాతం స్విట్జర్లాండ్ నుంచే వస్తున్నది. ఆ తర్వాత యూఏఈ (16 శాతం), దక్షిణాఫ్రికా (దాదాపు 10 శాతం) దేశాలున్నాయి. ఇక వెండి దిగుమతులు జనవరిలో 82.84 శాతం ఎగిసి 883.18 మిలియన్ డాలర్లకు చేరాయి. కాగా, దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు రికార్డు స్థాయిలో నమోదవుతున్న విషయం తెలిసిందే.

ఏప్రిల్-జనవరిలో..

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో గడిచిన 10 నెలల్లో (ఏప్రిల్-జనవరి) దేశీయ ఎగుమతులు 358.91 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇదే సమయంలో 601.90 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులు జరిగాయి. ఎగుమతులు 1.39 శాతం పెరిగితే.. దిగుమతులు 7.43 శాతం పెరిగినట్టు తాజా గణాంకాల ద్వారా తెలుస్తున్నది. ఇక వాణిజ్య లోటు 242.99 బిలియన్ డాలర్లుగా ఉన్నది. పసిడి దిగుమతులు 32 శాతం ఎగిసి 37.85 బిలియన్ డాలర్ల నుంచి 50 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అయితే గత ఆర్థిక సంవత్సరం మొత్తంగా దేశీయ పుత్తడి దిగుమతులు 45.54 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి 60 బిలియన్ డాలర్లకు చేరవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. దేశీయ దిగుమతుల్లో బంగారం వాటానే 5 శాతానికి పైగా ఉంటున్నది. చైనా తర్వాత గోల్డ్ దిగుమతులు ఎక్కువగా జరుగుతున్నది భారత్‌లోకే. నగల వ్యాపారుల నుంచి విపరీతమైన డిమాండే కారణం. తగ్గిన కస్టమ్స్ సుంకాలు, సురక్షిత పెట్టుబడి సాధనంగా ఉండటం కూడా కారణాలే అంటున్నారు. గత వారం ఆల్‌టైమ్ హైని తాకుతూ తులం రూ.89,400 పలికిన సంగతి విదితమే.

'సంఘర్షణలు, పరస్పర సుంకాలతో అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం నెలకొన్నప్పటికీ వస్తు, సేవల రంగాల్లో భారతీయ ఎగుమతులు బాగానే జరిగాయి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, బియ్యం, రత్నాలు, ఆభరణాల ఎగుమతులు ఆశాజనకమైన వృద్ధినే కనబర్చాయి. గత ఆర్థిక సంవత్సరం దేశీయ ఎగుమతులు 778 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరం 800 బిలియన్ డాలర్లను మించిపోవచ్చు. గతంతో పోల్చితే ఈ జనవరిలో రత్నాలు, ఆభరణాల ఎగుమతులు 15.95 శాతం ఎగిసి సుమారు 3 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.'

-సునీల్ భరత్‌వాల్, వాణిజ్య కార్యదర్శి

'కమోడిటీ, మెటల్ ధరల్లో ఒడుదొడుకులు జనవరిలో దేశీయ ఎగుమతుల క్షీణతకు కారణమయ్యాయి. డాలర్‌తో పోల్చితే స్థిరత్వం లోపించిన రూపాయి మారకం విలువ, సుంకాల సమరం వంటివి కూడా ఇబ్బందికరంగా మారాయి.

-అశ్వినీ కుమార్, ఎఫ్ఐఈవో అధ్యక్షుడు

మార్కెట్లోకి ఆడీ ఆర్ఎస్ క్యూ8

ప్రారంభ ధర రూ.2.49 కోట్లు

ముంబై, ఫిబ్రవరి 17: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడీ..ఎస్‌యూవీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలో మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆర్ఎస్ క్యూ8 పేరుతో విడుదల చేసిన ఈ కారు ప్రారంభ ధరూ.2.49 కోట్లు. 4 లీటర్ల వీ8 టీఎఫ్ఎస్ఐ ఇంజిన్‌తో రూపొందించిన ఈ కారు కేవలం 3.6 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. టాప్‌స్పీడ్ 305 కిలోమీటర్లు. హెచ్‌డీ మ్యాట్రిక్స్ ఎల్ఈడీ హెడ్ లైట్, భద్రత ప్రమాణాలు మెరుగుపరచడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు ఏర్పాటు చేసింది.

విమానాశ్రయంలో రన్‌వే అప్‌గ్రేడ్ పూర్తి

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 17: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆధునిక నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జీఎమ్మార్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ.. నూతన రన్‌వే అందుబాటులోకి రావడంతో విమానాల రాకపోకలు మెరుగుపడటంతోపాటు భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయని వివరించారు. అధునాతన వ్యవస్థ 300 మీటర్ల(ఆర్‌వీఆర్) దృశ్యమానం ఉన్న ప్రతికూల వాతావరణంలో విమానాలు సురక్షితంగా ల్యాండింగ్ అయ్యే వీలు పడనున్నది.

MAGELLANIX CLOUD

మాజిల్లానిక్‌లో 3,500 ఉద్యోగాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17: హైదరాబాద్‌కు చెందిన టెక్నాలజీ సంస్థ మాజిల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్..వ్యాపారాన్ని శరవేగంగా విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఒకవైపు గణనీయమైన ఉద్యోగావకాశాలు కల్పిస్తూనే మరోవైపు కృత్రిమమేధస్సు ఆధారిత సేవలను విస్తరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కంపెనీ ఎండీ, గ్లోబల్ సీఈవో జోసెఫ్ సుధీర్ తెలిపారు. తెలంగాణలో పురోగామి విధానాలు, ప్రతిభావంతుల లభ్యత కారణంగా మా కార్యకలాపాలకు విస్తరణకు ఇది అనువైన ప్రాంతంగా ఉన్నదని భావించి ఇక్కడ విస్తరణకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వచ్చే రెండేండ్లకాలంలో రూ.600 కోట్ల టర్నోవర్‌తోపాటు ఉద్యోగుల సంఖ్యను 5 వేలకు పెంచుకోబోనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సంస్థలో 1,600 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ.564 కోట్ల ఆదాయాన్ని గడించింది.

యాపిల్ కన్నా.. రిలయన్సే మిన్న

అత్యుత్తమ బ్రాండ్లలో ప్రపంచంలోనే రెండో స్థానం
ఫ్యూచర్‌బ్రాండ్ ఇండెక్స్‌లో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ సంస్థ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: యాపిల్, నైక్ తదితర గ్లోబల్ దిగ్గజ బ్రాండ్లను వెనక్కునెట్టి భారతీయ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అత్యుత్తమ బ్రాండ్ జాబితాలో దూసుకుపోయింది. తాజాగా విడుదలైన ఫ్యూచర్‌బ్రాండ్ ఇండెక్స్ 2024 లిస్టులో సామ్‌సంగ్ తర్వాత బెస్ట్ బ్రాండ్‌గా ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రెండో స్థానంలో నిలిచింది. ఆ తర్వాతే యాపిల్, నైక్, వాల్ట్ డిస్నీ, నెట్‌ఫ్లిక్స్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్, టొయోటా వంటి ప్రముఖ సంస్థలుండటం గమనార్హం. కాగా, 2023తో పోల్చితే 2024లో సామ్‌సంగ్ 5వ స్థానం నుంచి నెంబర్ 1కు చేరింది. ఇక రిలయన్స్ 13 నుంచి 2కు వచ్చింది. అయితే యాపిల్ 1 నుంచి 3కు దిగజారింది. 2014లో అగ్రస్థానంలో ఉన్న గూగుల్.. 2024లో 57కు పడిపోయింది. మెటా కూడా 11 నుంచి 52కు దిగొచ్చింది. బోయింగ్, ఫోక్స్‌వాగన్ సంస్థలకైతే తాజా ర్యాంకింగ్స్‌లో చోటే లేకుండా పోయింది. ఇదిలావుంటే ఈసారి జాబితాలో రిలయన్స్ మినహా మరే ఇతర భారతీయ సంస్థలు లేవు. 'గడిచిన దశాబ్దానికిపైగా ఫ్యూచర్‌బ్రాండ్ ఇండెక్స్.. విజయవంతమైన బ్రాండ్లు మనుగడ సాగించడంపైనే గాక, నిలకడైన వృద్ధిని ఎలా నిలబెట్టుకుంటున్నాయో తెలియపరుస్తున్నది' అని నిర్వహకులు ఈ సందర్భంగా అన్నారు. కాగా, ఫ్యూచర్‌బ్రాండ్ ఇండెక్స్.. ఓ వార్షిక అధ్యయనం. మార్కెట్ క్యాపిటలైజేషన్, మరికొన్ని అంశాల ద్వారా టాప్-100 కంపెనీలతో ఓ జాబితాను సిద్ధం చేస్తుంది.

రూ.250తో సిప్

ప్రారంభించిన ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్

ముంబై, ఫిబ్రవరి 17: చిన్న స్థాయి పెట్టుబడిదారులను ఆకట్టుకోవాలనే ఉద్దేశంలో ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్..మరో సిస్టమెటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(సిప్)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కేవలం రూ.250తో ఈ జన్‌నివేశ్ సిప్ స్కీంను సెబీ చైర్‌పర్సన్ మాధవి పూరి బచ్ సోమవారం ప్రారంభించారు. తొలిసారి మదుపు చేసేవారు, చిన్న మదుపర్లు, సెబీ అర్బన్‌లో ఉండే వారి లక్ష్యంగా ఈ సిప్‌ను ప్రారంభించినట్లు కంపెనీ ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ నంద కిశోర్ ఈ సందర్భంగా తెలిపారు. సాధారణంగా రూ.500తో సిప్ చేసే వెసులుబాటు ఉండగా, దీనిని మరింత మందికి చేరువ చేసేలా దీనిని సగానికి సగం తగ్గించి రూ.250కే సిప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. రోజు, వారం, నెలవారీ మొత్తంలో ఈ సిప్ కింద మదుపు చేయవచ్చును.

ఐఎస్‌బీకి 27వ ర్యాంకు

ISB

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్‌లోని ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బీ) దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. సోమవారం విడుదలైన ఫైనాన్షియల్ టైమ్స్ (ఎఫ్‌టీ) గ్లోబల్ ఎంబీఏ ర్యాంకింగ్ -2025లో దేశంలోనే టాప్-1 స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇక అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో 27వ స్థానానికి ఎగబాకింది. అంతక్రితం ఏడాది 31వ స్థానంలో నిలిచి ఉన్నది.

జీవించే హక్కును కాలరాస్తున్న కేంద్రం

- ఇంకెన్నాళ్లు బూటకపు ఎన్‌కౌంటర్లు
- పౌర హక్కుల నేత నారాయణరావు నిలదీత

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): బీజేపీ పాలనలో ఆదివాసీల హక్కులు ప్రమాదంలో పడ్డాయని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు ఆవేదన వ్యక్తం చేశారు. జీవించే హక్కును ఎన్‌కౌంటర్ల ద్వారా కేంద్రం కాలరాస్తున్నదని దుయ్యబట్టారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో హత్యాకాండ కొనసాగిస్తున్నారు. సుమారు 650 భద్రతా దళాల క్యాంపులతో దండకారణ్యంలో కూంబింగ్ నిర్వహిస్తూ ఆదివాసీలను అమానుషంగా హత్య చేస్తున్నారు. ఏడాది కాలంలో దాదాపు 400 మంది చనిపోయారు. అసలు ఎన్‌కౌంటర్ కొనసాగుతుండగానే మృతుల సంఖ్య బయటికి వస్తున్నది. ఇది ఎలా సాధ్యం? ముందుగానే ఆదివాసీలను క్యాంపుల్లో నిర్బంధించి.. చంపాలనుకున్నప్పుడు మావోయిస్టుల దుస్తులు వేసి అడవిలోకి తీసుకెళ్లి చంపడం అనవాయితీగా వస్తున్నది. ఇంకెన్నాళ్లు ఈ బూటకపు ఎన్‌కౌంటర్లు కొనసాగిస్తారు?' అని నారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పౌర హక్కుల నేత, అమరుడు అజాం అలీ వర్ధంతిని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

84 పందెం కోళ్లు రూ.16.60 లక్షలు

రాజేంద్రనగర్ కోర్టు వద్ద కోళ్ల వేలం పాటలో జనం

మొయినాబాద్, ఫిబ్రవరి 17: ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఫామ్‌హౌజ్‌లో కోడిపందాలు ఆడుతుండగా పోలీసులు దాడిచేసిన విషయం తెలిసిందే. ఆ దాడిలో స్వాధీనం చేసుకున్న పందెం కోళ్లను సోమవారం రాజేంద్రనగర్ న్యాయస్థానంలో న్యాయమూర్తి సమక్షంలో వేలంవేశారు. 84 పందెం కోళ్లను వేలం వేయగా రూ.16.60లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. పందెం కోళ్లు అత్యంత ఖరీదైనవి కావడంతో ఆ బ్రీడ్ మరొకరికి దక్కనివ్వవద్దని పందెంకోళ్ల రాయుళ్లు సిండికేట్‌గా ఏర్పడి దక్కించుకున్నారు. ఈ కోళ్ల విలువ రూ.3 కోట్లు ఉంటుందని ఏపీ నుంచి వచ్చిన పందెం రాయుళ్లు పేర్కొన్నారు.

పీఎం ఆశా స్కీమ్ పొడిగింపు

న్యూఢిల్లీ: పీఎం-ఆశా పథకాన్ని 2025-26లో కొనసాగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. వ్యవసాయోత్పత్తుల సేకరణ కార్యకలాపాలను సమర్థంగా అమలు చేయడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. నోటిఫై చేసిన పప్పులు, నూనె గింజలు, కోప్రాలను ముందుగా నమోదు చేసుకున్న రైతుల నుంచి రాష్ట్ర స్థాయి సంస్థల ద్వారా సేకరిస్తారు. ఫెయిర్ యావరేజ్ క్వాలిటీకి అనుగుణంగా ఉన్నవాటిని సేకరిస్తారు. కనీస మద్దతు ధరకు కేంద్ర నోడల్ ఏజెన్సీలు ఈ సేకరణను చేపడతాయి. పీఎం ఆశా స్కీమ్‌లోని ప్రైస్ సపోర్ట్ స్కీమ్ కింద వీటిని సేకరిస్తారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో కంది పప్పును ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ సహా 9 రాష్ట్రాల నుంచి సేకరించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రైతులు పండించిన కందులను నూరు శాతం కొనుగోలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు కేంద్రం పేర్కొన్నది.

అమెరికాలో గిరిజన విద్యార్థుల గోస

- ట్రంప్ నిర్ణయంతో ఉపాధికి దూరం
- ఆర్థిక ఇబ్బందులతో నిత్యం పస్తులు
- డబ్బుల కోసం తల్లిదండ్రులకు ఫోన్లు
- ఆదుకోని అంబేద్కర్ ఓవర్సీస్ పథకం
- నిధుల విడుదల్లో సర్కారు నిర్లక్ష్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్